విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 21, ఆగస్టు 2024

నారాయణ కళాశాలపై చర్యలు చేపట్టాలి

ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బిసి విద్యార్థి సంఘం నాయకులు

విశాలాంధ్ర-జేఎన్టీయూపీ : అనంతపురం నారాయణ గర్ల్స్ క్యాంపస్‌లో గత నాలుగు రోజుల నుండి కనీసం తాగునీరు, మౌలిక సదుపా యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని మంగళవారం నారాయణ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాలు ధర్నా చేపట్టాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ , బీసీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.. నారాయణ విద్యాసంస్థలు తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలకు ఫీజులు రూపంలో వసూలు చేసుకొని కళాశాలలో కనీసం మౌలిక వసతులు కల్పించడంలో యాజమాన్యం విఫలమైందని అన్నారు. అనంతపురం నగరానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి వై.వి శివారెడ్డి బిల్డింగ్‌లో నారాయణ గర్ల్స్ క్యాంపస్ నిర్వహిస్తున్నారు. కళాశాలకు అనుమతికి మించి విద్యార్థినిలను 2200 మంది కళాశాలలో చేర్చుకొని ఒక్కొక్క విద్యార్థి నుంచి లక్ష రూపాయలు పైబడి డబ్బులు వసూలు చేసుకొని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యపు వైఖరికి నిదర్శనం అన్నారు. ఒకే గదిలో పది నుంచి 15 మంది విద్యార్థులను ఉంచి విద్యార్థులను చీకటి గదిలో ఇరుకిరుకుగా సరైన వెలుతురు గాలి లేక మానసికంగా నైతికంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గత ఐదు రోజుల నుంచి నీళ్ల లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ తల్లిదండ్రులకు చెప్పుకోవడం కోసం ఇంటికి ఫోన్ చేసే ప్రయత్నంలో మొత్తం నారాయణ కళాశాలలో ఉన్న ఫోన్ సర్వర్ పనిచేయ కుండా సమస్య బయటకు రాకుండా ఏర్పాటు చేశారు .ఒకవైపు విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు పడుతూ సరైన సౌకర్యాలు లేక మరోవైపు తల్లిదం డ్రులు ఫీజు కట్టిన దానికైనా మౌలిక సదుపాయాలు కల్పించాలని యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. కళాశాలలో ఉండాల్సిన ఏజీఎం పి.హరి ప్రసాద్.. విద్యార్థులకు తల్లిదండ్రులకు సమాధానం చెప్పలేక గత ఐదు రోజుల నుంచి కళాశాలకు రాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఆర్ఐఓ కి చెప్పినప్పటికీ ఈ సమస్యపై పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధు, పట్టణ అధ్యక్షుడు భీమేష్, పట్టణ నాయకులు గణేష్, సాయి ఐ ఎస్ ఎఫ్ నగర్ అధ్యక్ష కార్యదర్శులు మంజు, ఉమామహేష్ నాయకులు సమీరు,తారక్, పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్, వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. మంగళవారం అనంతపురం జెడ్పీ డీపీఆర్ భవనంలో జిల్లా సంప్రదింపుల కమిటీ,జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశాన్ని నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ.. గత జిల్లా సంప్రదింపుల కమిటీ ఎన్నికల సమయం కావడంతో ప్రజలకు ఇవ్వాల్సిన రుణం సరైన సమయంలో ఇవ్వలేకపోవడం, లక్ష్యాలను చేరుకోలేకపోయిందని, ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎల్.డి.ఎం బ్యాంకర్లపై ఉందని గుర్తు చేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అందరికీ ఉద్యోగం కల్పించా లని, నిరుద్యోగాన్ని పారద్రోలాలనే లక్ష్యం తో పని చేస్తున్నారన్నారు. బ్యాంకర్లు బాధ్యత గా పనిచేయాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రుణాలు మంజూరు చేయా లన్నారు. బ్యాంకర్లు ప్రభుత్వ పథకాలపై కనీస అవగాహన లేక సమావేశాలకు వస్తున్నారని, జిల్లాలో రైతులు, మహి ళలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల వారి కి రుణాలు మంజూరు చేసేలా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయా శాఖల అధికా రులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి అర్హత కలిగిన వారికి రుణాలు మం జూరు చేయాలన్నారు. జిల్లాలో నియో జకవర్గంలో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు అవసం మైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు ఎంపీ ల్యాడ్స్ కింద నిధులు కేటాయిస్తా మన్నారు.

అనంతపురం జిల్లా అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లాల స్థానంలో రెండో స్థానంలో ఉందని, సమాజంలో పంటలు పండించకుంటే తమకు అవమానంగా భావించి బంగారు నగలు తాకట్టు పెట్టి, లేదా అప్పు చేసి పంటలు నష్టపోతే వారిని ప్రభుత్వం బ్యాంకుల ద్వారానే ఆదుకునే పరిస్థితి ఉందని, కావున బ్యాంకులు ప్రధానపాత్ర పోషి స్తుందని తెలిపారు.

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం నూతన ఎస్పీ పి.జగదీష్‌ని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్పీ జగదీష్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయనకు ఎంపి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిస్థితులపై ఇరువురు చర్చించారు.

భారీ వర్షాలకు రహదారులు జలమయం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో సోమ వారం రాత్రి కురిసిన వర్షా లకు అనేక రహదారులు జలమయమయ్యాయి. రైతులు సాగుచేసిన పంటలు నీట మునిగాయి. విడపనకల్లు మండలంలో విడపనకల్లు, ఆర్ కొట్టాలా, గడేకల్లు, పోలికి-పెంచలపాడు మధ్య రహదారులు జలమయమయ్యాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులకు గురయ్యారు. నియోజకవర్గంలో చీని, దానిమ్మ పంటలు నీటి మునిగి రైతులు నష్టపోయారు. వాగులు వంకలు పొంగి పొర్లాయి.

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయండి...

విశాలాంధ్ర-అనంతపురం: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ అనుబంధ ఆర్టీసీ కార్గో పోర్టర్స్ యూనియన్ సమావేశం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో జరిగింది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసి కార్గో లైసెన్స్ పోర్టర్స్‌గా పనిచేస్తున్న కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు, ఆర్టీసీ అధికారులు చొరవచూపి కార్మికులకు లైఫ్ ఇన్సూరెన్సులు,బస్సు పాసులు ఏర్పాటు చేయాలన్నారు. బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వేల కోట్ల రుపాయలు కార్పొరేట్ కంపెనీలకు రుణ మాఫీ చేసిందన్నారు కార్పొరేట్ల సంపదను కష్టజీవులు,ప్రజల అభ్యున్నతికి ఖర్చు పెట్టాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్ర మను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలన్నారు, 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లను కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు,అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యలపై జాతీయ సమ్మేళనాల్లో చర్చించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయిస్తామన్నారు. సమావేశంలో ఏఐటీ యూసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి, నాయకులు నాగరాజు, షెక్షా, భాషా, బాబా ఫకృద్దీన్ పాల్గొన్నారు.

హెచ్.ఎల్.సి కాల్వకు పైపింగ్..

- ఎమ్మెల్యే కాలవ చొరవతో పనులు పూర్తి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : తుంగభద్ర జలాశయం నుండి వచ్చే ఎగువ కాలువకు పైపింగ్ పడిన సంఘటన మంగళవారం వేకువజామున చోటుచేసుకుంది. డీ. హీరేహాల్ మండలం నాగలాపురం గ్రామ సమీపంలో 117/200 కిలోమీటర్ వద్ద ఎడమ వైపున పైపింగ్ పడింది. దీంతో నీరు వృథాగా బయ టికి వెళ్లాయి. రైతులు గమనించి హెచ్.ఎల్.సి లస్కర్లకు సమాచారం అందించారు. దీంతో అధికారులు అక్కడికి చేరుకొని పైపింగ్‌ను పరిశీలిం చారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెంటనే పడిన పైపింగ్ను యుద్ధప్రాతిపదికంగా పనులు పూర్తి చేయించాలని హెచ్.ఎల్.సి అధికారులకు ఆదేశించారు. ఎంతో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, సాల్లాపురం బాబులు జెసిబి, హిటాచి వాహనాలను ఏర్పాటు చేసి, పైపింగ్ పడిన చోట పనులను పూర్తి చేయించారు. ఎస్కేప్ ఛానల్ ద్వారా 350 క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేసి పనులు చేయించారు. పైపింగ్ పూర్తి చేయించేందుకు మంగళవారం సాయంత్రం వరకు సమయం పట్టింది. హెచ్ఎల్సీ జేఈఈ అల్తాఫ్ దగ్గరుండి పనులను పూర్తి చేయించారు.

పరీక్షలు వాయిదా..

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం నాలుగో సెమిస్టర్, పీజీ రెండవ సెమిస్టర్ బుధవారం జరగవలసిన పరీక్షలు బంద్ కారణంగా వాయిదా వేస్తున్నట్లు పరీక్షల విభాగ అధిపతి ఆచార్య జీవి రమణ తెలిపారు. ఈ విషయం విద్యార్థులు గమనించా లని కోరారు. వాయిదా పడిన పరీక్ష తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.

మహిళలపై దాడులను ప్రభుత్వం అరికట్టాలి..

-బాల్య వివాహాలను అరికట్టాలి...
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోట్రేష్

విశాలాంధ్ర-రాయదుర్గంఅర్బన్ : విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు అంశాలపై అవగాహన సదస్సును ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి అంజి అధ్యక్షత న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిం చారు. ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రేష్‌లు మాట్లాడుతూ దేశంలోనూ, ఇటు రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటిని అడ్డుకట్ట వేయాలని, ఫోక్స్ చట్టం నిర్భయచట్టం దిశాచట్టం రకరకాల చట్టాలు తెచ్చినప్పటికీ నిలువరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ఐసీడీఎస్ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందన్నారు. బడి ఈడు పిల్లలు బడిలోనే చదవాలని నిబంధనలు ఉన్నప్పటికీ కేవలం నోటి మాటకు మాత్రమే పరిమితం అయ్యిందన్నారు. గ్రామస్థాయిలో మంచిగా చదువుకొని, విద్యార్థినిలను బాల్య వివాహాలు చేస్తున్న తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు సెల్ ఫోన్లు వాడకంతో వారి భవిష్యత్‌ను పెడదారి పడుతున్నారని, చెపుతున్నా వారిలో చైతన్యం రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సెల్ ఫోన్లు కళాశాలలకు అనుమ తించకుండా కట్టిన నిర్ణయ చట్టాలు తేవాలని, విద్యార్థిని విద్యార్థులు ప్రతిఒక్కరు చైతన్యవంతులై ఉద్యోగాలను సంపాదించి, ఈ దేశ భవిష్యత్తులో భాగస్వాములై ఉన్నతి స్థాయిలోకి ఎదిగి తల్లిదండ్రుల కలలని నెరవేర్చాలన్నారు. రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రైవేట్ వెంకటేశ్వర జూనియర్ కళాశాల గవర్నమెంట్ ఏపీ మోడల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వీరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి వంశీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్ నాయక్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు తిప్పే స్వామి, నరసింహులు, ఎన్ఎఫ్ఐడబ్లు మహిళా సమైక్య నాయకులు కవిత, పార్వతి, అమిదాబి, ఆసిన,లలిత, ఏఐఎస్ఎఫ్ నాయకులు దినకర్, మధు, సచిన్, భాను, ఏఐవైఎఫ్ నాయకులు అమన్, అల్తాఫ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్ ఇవ్వాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్ ఇవ్వాలని నాక్ బృందకి సిపిడిసి గౌరవ సభ్యుడు నాగమల్లి ఓబులేసు, సభ్యులు నాక్ బృందం చైర్ పర్సన్ ప్రొఫెసర్ శంకర్ ఈశ్వర్ పాటిల్‌కు మెంబర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్,నిరంజన్ రాయి ప్రొఫెసర్. సెబెస్టియాన్ కరెక్టోపురంకు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ బృందం సభ్యులు భూసెట్టి రమేష్ బాబు, కేకే ప్రసాద్ పచ్చివెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. నాక్ బృందం ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చిన సందర్భంగా మంగళవారం సభ్యులు ఒక శ్వేత పత్రాన్ని నాక్ బృందానికి అందజేశారు. విలువలతో కూడిన విద్య నాణ్యతతో కూడిన విద్య ఇస్తున్న మా నియోజకవర్గానికే తలమానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1980లో ప్రారంభమైందని, ఇప్పటికీ దాదాపు 44వ వసంతాలు పూర్తయి కొన్ని వేల మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యావంతులను చేసి మన దేశ అభివృద్ధికి దోహదపడిందన్నారు. 2016 ఫిబ్రవరి 8వ తేదీల్లో నాక్ బృందం పర్యటించి మా కళాశాలలకు బి గ్రేడ్ ఇచ్చారని, ప్రస్తుతం కళాశాలలో వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, బోధన పద్ధతులు, కళాశాల వాతావరణం, సమర్థత అన్నిటినీ పరిశీలించి ఎ ప్లస్ గ్రేడింగ్ ఇవ్వాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారం తొలగింపు

విశాలాంధ్ర-పామిడి: ఇటీవల కురుస్తున్న వర్షాలకు పామిడి పట్టణ పరిధిలోని పలు వార్డులో డ్రైనేజ్ కాలువ, చెత్తాచెదారం అడ్డుగా ఉండడంతో టీడీపీ నాయకులు మంగళవారం స్పందించారు. గంగిరెడ్డి కాలవలో నీరు వెళ్లడానికి చెత్తాచెదారం అడ్డుగా ఉండడం వల్ల, అలాగే ప్రధాన వీధుల్లో వర్షపు నీరు నిలబడి మడుగులా తయారైన చోట జెసిబి పెట్టి చెత్త చెదారం తీసి చేయుడంతో అపరిశుభ్రత లేకుండా చేశారు. వార్డులో కాలి నడకన వెళ్లడానికి కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారు. టీడీపీ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో అర్అర్ . రమేష్ కాలువలో మురుగు నీరు పోయేలాగా చేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర కళ్యాణమండపంలో మంగళవారం ధర్మవరానికి చెందిన రోటరీ క్లబ్ వారు శ్రీ చౌడేశ్వరి దేవి వీవర్స్ సంక్షేమ సంఘం సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు ఉచితంగా పరీక్షలు చేశారు. ఆపరేషన్లకు అవసరమైన వారిని గుర్తించారు. ప్రతినెలా 3వ మంగళవారం ఉరవకొండలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తొగుట వీర క్షత్రియ కళ్యాణమండపం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక సభ్యులు వేల్పుల శ్రీనివాసులు, పెద్దకోట్ల రవి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామిడి: పట్టణ పరిధిలోని నాలుగో వార్డ్ చెందిన టీడీపీ కార్యకర్త ఇల్లూరు నాగరాజు(50) గుండెపోటుతో మృతి చెందడంతో అర్అర్. రమేష్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పాల్యం గ్రామంలో పి.నారాయణస్వామి(45) రెండు వారాల క్రితం చనిపోయాడు. ఆ కుటుంబానికి రూ.26,500 ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా పామిడి మండలంలో కష్టలలో వున్న తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు తమవంతుగా ఆర్థిక సహాయం అందించడమే కాకుండా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, రాజేష్ నాయక్, మల్లికార్జుననాయక్, డీలర్ గురుమూర్తి నాయక్, సురేష్ నాయక్, అంజినాయక్, ఎర్రిస్వామి, పి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు యానిమేటర్ మోసం చేశారు..న్యాయం చేయండి..

.. 4 గంటల పాటు బైఠాయించిన మహిళలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కెనరా బ్యాంక్ అధికారులు, మండల పరిధిలోని మల్లికార్జునపల్లి ఐకెపి యానిమేటర్ మల్లికార్జున సుమారు రూ.80 లక్షలు మహిళల సొమ్మును చేశారని మహిళలు రోడ్డుపై బైఠాయించారు. మంగళవారం కెనరా తలుపులు ముగించి వందలాది మంది మహిళలు కళ్యాణదుర్గం అనంతపురం ప్రధాన రహదారిలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆధీనంలో యానిమేటర్ గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున, బ్యాంక్ అధికారులు కుమ్మక్కై 30 సంఘాల మహిళా సభ్యులకు తెలియకుండా 80 నుంచి కోటి రూపాయల వరకు కాజేసి భవంతులు కట్టుకున్నారని, బ్యాంక్ అధికారులు ఇళ్ల చుట్టూ తీసుకున్న అప్పును కట్టాలని ప్రతినిత్యం వేధిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంక్ అధికారులు ప్రమేయం లేకుండా ఎలా ఇచ్చారు. మా ప్రమేయం లేకుండా మీరు ఎందుకు వస్తున్నారు అని అధికారులను నిలదీశారు. ఒక సంఘానికి న్యాయబద్ధంగా బ్యాంక్ అధికారులు ఇవ్వాలంటే సవాలక్ష నిబంధనలు, ఒక సంఘం సభ్యురాలు లేకున్నా కూడా ఇవ్వని బ్యాంక్ అధికారులు యానిమేటర్ మల్లికార్జునకు ఎలా ఇచ్చారో చెప్పాలన్నారు. పోలీసులకు మహిళా సంఘం సభ్యురాళ్లకు గంటలపాటు వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై వివరణ కోరేందుకు బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ చరవాణి ద్వారా సంప్రదించగా స్పందించలేదు.

పాఠశాలకు ఎమ్మెల్యే తక్షణ సహాయం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : శెట్టూరు మండల పరిధిలోని ములకలేడు పాఠశాలకు రూ.25,000 తక్షణ సహాయం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అందజేశారు. మంగళవారం ఆ గ్రామానికి ఎమ్మెల్యే వెళ్ళగా పాఠశాల ఉపాధ్యా యురాలు పద్మావతమ్మ పాఠశాలలో వసతులు లేక అపరిశుభ్రంగా ఉందని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అక్కడే ఉన్న డీఈఓ శ్రీధర్ చేతుల మీదుగా రూ.25,000 తక్షణ సహాయం అందజేసి అవసరమైతే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సాయం చేస్తానని పిల్లల విద్యపై శ్రద్ధ చూపాలన్నారు.

డీఎస్సీ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయదుర్గం : ఈనెల 25 నుండి 74ఉడేగోళంలో ఉన్న టెక్స్టైల్ పార్క్ వద్ద ఉచిత టెట్, డీఎస్సీ కోచింగ్ ప్రారంభమైందని, డీఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలో ఇచ్చిన హామీలో భాగంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ప్రమాణ స్వీకారం రోజునే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16 వేలు పైచిలుక ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే సంతకం చేశారని, ఈ నేపథ్యంలో హైదరాబాద్, కర్నూల్, అవనిగడ్డ నుండి నిష్ణాతులైన అధ్యాపకులతో టెట్టు, డీఎస్సీ పరీక్షకు శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు.

గురుకుల పాఠశాల నిర్మాణాన్ని యుద్ధపాతిపదికన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: నియోజకవర్గంలోని గుమ్మగట్ట ప్రాంతంలోని గోనభావి దగ్గర నిలిచిపోయిన గురుకుల పాఠశాల నిర్మాణాన్ని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, సహాయ కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వంశీ సందర్శించారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాయదుర్గం ప్రాంతంలోని గోనభావిలో గత టిడిపి ప్రభుత్వం 2017 లో మంజూరైన గురుకుల పాఠశాల అర్ధాంతరంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయన్నారు. పేద, మధ్య, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యను ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకుంటూ ఉన్నారన్నారు. రాయదుర్గం ప్రాంతంలో గోనబావిలో ఉన్న గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి అయితే దాదాపు పేద, మధ్య తరగతికి చెందిన 1000 మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ హాస్టల్ సౌకర్యం కల్పించడానికి అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వంలో మంజూరైన గురుకుల పాఠశాల 2019 వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పనులను అర్ధాంతరంగా భవన నిర్మాణాన్ని ఆపివేశారని తెలిపారు. ప్రస్తుత అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అయినా పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేసి రాయదుర్గం ప్రాంతంలో గోనబావిలో నిర్మాణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గోనబావిలో గురుకుల పాఠశాల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడంతో ఆ గురుకుల పాఠశాలలను వేరుశెనగ కాయలకు గోడండ్లుగా నిర్వహించడం బాధాకరమన్నారు. నిర్మాణపు పనులను వెంటనే ప్రారంభించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు, వంశీ ,సచిన్ ,కార్తీక్ ,యశ్వంత్, ఉమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో పంట పొలాల మునక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: తుఫాన్ ప్రభావంతో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు అనంతపురం జిల్లా రైతాంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా అనంతపురం జిల్లా పడమటి మండలాలైన కళ్యాణదుర్గం, రాయదుర్గం, బ్రహ్మసముద్రం, సెట్టూరు, కంబదూరు, కుందుర్పి ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా పంట పొలాలు మునిగిపోయాయి. ఆస్తి నష్టం, పంట నష్టం జరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. సెట్టూరు మండలం అనుంపల్లి లో భారీ వర్షం కారణంగా ప్రధాన రహదారి తెగిపోయి రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అనుంపల్లి చెరువు మరువ పోవడంతో కల్వర్టు కొట్టుకుపోయింది. రహదారి కొట్టుకుపోయిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సంఘటన స్థలానికి వెళ్లి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులకు ఆదేశించారు. కంబదూరు మండలం జక్కిరెడ్డిపల్లిలో రైతు నాగేష్ కు చెందిన మూడు ఎకరాల వంకాయ పొలం నీట మునిగింది. పూత దశలో ఉన్న పంట నీట మునగడంతో తీవ్రంగా నష్టపోయిన ట్లు ఆవేదన చెందారు. ములకలేడు గ్రామంలో తలారి ఓబుల నాయుడు కు చెందిన రెండు ఎకరాల మిరప పంట పూర్తిగా దెబ్బతింది. వారం రోజుల కిందట నాటిన మిరపపొలం నిండా నీళ్లు చేరడంతో నారంతా కొట్టుకుపోయింది. కురాకులపల్లిలో ఆవు, దూడ నీటి కుంటలో పడి మృతి చెందాయి. పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. రహదారులు దెబ్బతిన్నాయి. చెరువులకు గండ్లు పడ్డాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నియోజకవర్గం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశించారు. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు అభ్యర్థిస్తున్నారు.

గుత్తిలో 'మెగా' రక్తదాన శిబిరం..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ప్రభుత్వ వైద్యశా లలో మంగళవారం పద్మ విభూషణ్ డాక్టర్ మెగా స్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు అఖిల భారత చిరంజీవి యువత అనంతపురం జిల్లా అధ్యక్షులు పాటిల్ సురేష్, రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎల్లప్ప సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అభిమానులు మాట్లా డుతూ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 40మంది వరకు అభిమానులు హాజరై రక్తదానం చేశారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటిల్ సురేష్,చిన్న వెంకటేశులు,అశ్వ నాగప్ప, వెంకటపతి నాయుడు, బోయగడ్డ బ్రహ్మయ్య, గోరంట్ల నాగయ్య, మిద్దె ఓబులేసు, మురళి నాయక్, రంగా, ధనంజయ, వెంకటేష్, హరికృష్ణ, షేక్షావలి, షాహిద్,హొసేన్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో జపనీస్ విద్యార్థుల ఇంటర్న్‌షిప్

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల కు ఇద్దరు జపనీస్ విద్యార్థులు సుజుకి షోటా, ఉసామి లు రెండు వారాల కళాశా లో ఇంటర్న్‌షిప్ శిక్షణ పొందనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.యువరాజ్ తెలిపారు. ఐజు విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డేటా సైన్స్ విభాగంలో రెండు వారాలు అధ్యయనం చేయనున్నారు. బెంగుళూరు, చిత్తూరు, వెల్లూరు చుట్టుపక్కల భారతీయ నగరాల్లో ట్రాఫిక్ పరిస్థితులను విశ్లేషించే పనిలో ఈ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు ప్రొఫెసర్, డాక్టర్ ఉదయ్ కిరణ్ రేజ్, ఐజు రీసెర్చ్ సెంటర్ క్లస్టర్(బి) నాయకులు, ఐజు విశ్వవిద్యాలయం జపాన్ ఈ విద్యార్థులతో కలిసి ఉన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, ఆగస్టు 2024

చెరువుల ఆక్రమణను అరికట్టండి..

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని చెరువుల ఆక్రమణను అరికట్టాలని, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు, నాయకులు కోరుతున్నారు. ఆదేపల్లితండా సమీపంలో గల 964/2 వడ్డివాని కుంట 13.85 సెంట్లు, చెరువు భాగంలో పలువురు రైతులు దురాక్రమణచేసి ఆ ప్రదేశంలో హద్దులు వేసుకుని చెరువు ఎక్కడ అనేలా చేస్తున్నారు. దీంతో చెరువు కనుమరుగ య్యేలా ఉంది. కొంతమంది ధనార్జనే దేయముగా ఆక్ర మించి తెగిన కాటికి అమ్మేస్తున్నారని వినికిడి. చెరువు భూభాగాలను అధిక ధరలకు అమ్ముకుంటూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని తెలుస్తుంది. మండల వ్యాప్తంగా చెరువు భూభాగాలు కనబడితే చాలు(ఎఫ్‌టిఎల్) ఫుల్ ట్యాంక్ లెవెల్ భూభాగాన్ని అధికారుల అండదండలతో ఆక్రమించుకొని, అమాయకుల పేర్లు మీద రిజిస్టర్లు చేయించి, మరల వారి పేరుపై రిజిస్టర్లు చేసుకొని మ.మ అనిపిస్తున్నారు. మరికొందరు ఏకంగా పంటలు వేసుకుని, అడిగే వారు లేరు కదా అని తెగనమ్మి సొమ్ము చేసుకుంటున్నాను, మండల వ్యాప్తంగా పలు చెరువులలో ఈ విధంగా కబ్జా చేసిన చెరువులు మరిన్ని ఉన్నాయి.

కొంకల్లును సందర్శించిన ఉన్నతాధికారులు

-అతిసార వ్యాధిగ్రస్తుల కోసం వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని కొంకల్లు గ్రామానికి మంగళవారం జిల్లా ఉన్నతాధికారులు డిఎంహెచ్ఓ మంజువాణి, డిపిఓ విజయ్ కుమార్ రెడ్డి, పెనుగొండ డీఎల్పిఓ శివనారాయణరెడ్డి, ఆర్డబ్ల్యు ఎస్ ఈఈ మల్లికార్జున్ పర్యటించారు. గ్రామంలో వారం రోజుల నుండి అతిసార ప్రబలి ఏడుగురు మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిన విషయమే. ఈ మేరకు మంగళవారం అధికారులు గ్రామంలో పర్యటించి వాంతులు, విరేచనాలు అవుతున్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి వైద్యసేవలు అందించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామంలో అందిస్తున్న తాగునీటి పైప్లైన్ ను పరిశీలించి మినరల్ వాటర్ అదిచాలని ఈవోఆర్డి నాగరాజు నాయక్, పంచాయతి కార్యదర్శి ప్రకాష్ కు సూచించారు. గ్రామంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరుబయట మలవిసర్జన చేయరాదని వేడిగా ఉండిన భోజనం చేయరాదని భోజనానికి ముందు తరువాత సబ్బుతో చేతులు కడక్కోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. డీఎంహెచ్వో మంజువాణి ఆరోగ్య సిబ్బందితో కలిసి మృతి చెందిన కుటుంబం సభ్యులను కలిసి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత ఓబన్నా, ఆర్డబ్ల్యుఎస్ డీఈ మను నాయక్, ఏఈ హరీష్, గుండుమల పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ పవిత్రోత్సవాల వేడుకలు ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు పవిత్రోత్సవాల వేడుకలను నిర్వహించారు. చివరి రోజున మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు సునీల్ కుమారాచార్యులు, సుదర్శనాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మహా పూర్ణాహుతితో పవిత్రోత్సవ వేడుకలు ముగిశాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేటికల కుల్లాయప్ప, దత్త శివ, శంకర సంజీవులు, సాగా సురేష్,బిల్లే నాగప్ప పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఎన్డీఏ కూటమి ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ధర్మవరం : నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించుట ఎన్డీఏ కూటమి ముఖ్య లక్ష్యమని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి హరీష్, నాయకులు షాకే ఓబులేష్ సునీల్ నారాయణస్వామి తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యాలయంలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు లను, మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్యను సంబంధిత శాఖల అధికారులతో చర్చించి మంత్రి ఆదేశాల మేరకు నివారిస్తామని తెలిపారు. దాదాపు 200కు పైగా అర్జీలు రావడం జరిగిందని తెలిపారు.

తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డు రూమును, రికార్డులను పరిశీలించారు. తదనంతరం చుక్కల భూములు,ప్రజా సమస్య పరిష్కార వేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దారు కరుణాకర్, డిప్యూటీ తహశీల్దారు రాంభూపాల్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ బిలాల్, విఆర్ఓలు త్యాగరాజు స్వామి,రాజు, నరసింహమూర్తి, తిప్పేస్వామి, దీపారాణి, నేత్రావతి, తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యురాలిని హత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: కలకత్తాలో మౌమిత అనే వైద్యురాలిపై అత్యాచారం చేసి ఆపై ఆమెను గొంతు కోసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మంగళవారం కదిరి-హిందూపురం ప్రధాన రహదారిపై రెండు వేల మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు వెలుగు మహిళా సంఘాలు అంగన్వాడి ఆశా కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టి కదిర-హిందూపురం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు ఆశీర్వాదమ్మ, వెలుగు ఏపీఎం రమణప్ప, రెయిన్బో కరస్పాండెంట్ జయసింహారెడ్డిలు మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి తమ ప్రాణాలను పణంగా పెట్టి రోగులను, మానవాళిని కాపాడుతున్న వైద్యులపై ఇలా అఘాయిత్యం చేసి ఆమెను హతమార్చడం చాలా హేయమైన చర్య అని ఖండించారు. నిందితుడిని ఉరితీయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధానమంత్రి, రాష్ట్రపతులు బలమైన చట్టాలు తీసుకువచ్చి ఇలాంటి కామాంధులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మానవ హారం నిర్వహించారు. ఏఎస్ఐ రమణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

జూ.డాక్టర్ హత్యాచారంపై నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-పెనుకొండ : ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలో కలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌమితపై జరిగిన అత్యాచారానికి, హత్యకు నిరసనగా ర్యాలీ నిర్వహించి దర్గా కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి అత్యాచారానికి గురైన డాక్టరుకు నివాళులు అర్పించారు. నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల బాలికలు లెక్చరర్స్ ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు.

అక్షరాలతో లక్షల వ్యాపారమా వార్తకు స్పందన

చర్యలు తీసుకుంటామని ఎంఈఓ వెల్లడి

విశాలాంధ్ర-కదిరి : ఎల్‌కేజి, యూకేజీ తరగతులకు అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య పాఠశాలను ఎంఈఓ చిన్నకృష్ణ తనిఖీ చేశారు. పట్టణంలో మదనపల్లి రోడ్డులోని శ్రీ చైతన్య విద్యా సంస్థ అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తుందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూన్న విషయంపై వివరణ కోరగా అనుమతుల కోసం డీఈఓ కార్యాలయం కు పంపామని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తెలపగా వాస్తవాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఎంఈఓ తెలిపారు.

ఏంపికి ఓం శాంతి సభ్యులు రాఖీ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నందు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి కార్యాలయం నందు మంగళవారం బ్రహ్మకుమారి ప్రజాపిత ఓం శాంతి సభ్యులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన ఓం శాంతి సభ్యులు తెలుగు మహిళలు. రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు నిందితులు అరెస్టు

2.80 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-గోరంట్ల: అక్రమంగా నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయిని విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు కేజీల 80 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పెనుకొండ డిఎస్పి ఆర్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మరియు సిఐ బోయ శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ, వి.రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు గోరంట్ల ఇన్స్పెక్టర్ బి. శేఖర్‌కి రాబడి సమాచారం మేరకు 20వతేదీన మంగళవారం మధ్యాహ్నం సుమారు.2.00 గంటల సమయంలో గోరంట్ల మండలం గుమ్మయ్యగారి పల్లి క్రాస్ సమీపాన గంజాయి కలిగి ఉన్న నలుగురు యువకులను అరెస్టు చేసి వారి నుండి సుమారు 2.కేజీల 80 గ్రాముల గంజాయిని స్వాధీనము చేసుకున్నామని తెలిపారు, షేక్ అఫ్రోజ్ (22) తండ్రి షేఫీ జామియా మసీదు దగ్గర, రాజీవ్ కాలనీ, గోరంట్ల గ్రామం, 2.షేక్ మొహమ్మద్ జునైడ్ (24) తండ్రీ మొహమ్మద్ రఫీ, జామియా మసీద్ దగ్గర సంత మార్కెట్ ఏరియా గోరంట్ల గ్రామం, మండలం, 3. మహమ్మద్ రిజ్వాన్ ఖాన్ (23) తండ్రి లేట్ మునావర్ ఖాన్, నివాసం జామియా మసీద్ దగ్గర సంత మార్కెట్ ఏరియా గోరంట్ల గ్రామం మరియు మండలం,4. మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్,(28) తండ్రి లేట్ మునావర్ ఖాన్, నివాసం జామియా మసీద్ దగ్గర సంత మార్కెట్ ఏరియా గోరంట్ల గ్రామం మరియు మండలం, గోరంట్ల గ్రామానికి చెందిన షైక్ అఫ్రోజ్, మహమ్మద్ జునైడ్, మహమ్మద్ రిజ్వాన్ ఖాన్, మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ మరియు మరి కొంతమంది స్నేహితులు అక్రమ మార్గంలో సులువుగా డబ్బులుసంపాదించడానికి గంజాయి సేకరించి గోరంట్ల చుట్టుపక్కల తక్కువ మోతాదులో ఎక్కువ ధరలకి గంజాయిని అమ్మి సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో గంజాయి తెచ్చి అమ్మేవారన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరవేయాలి..

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిషత్ కార్యాలయం నందు కార్యాలయ సమావేశం భవనంలో మంగళవారం ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు పాల్గొని మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా ఐసిడిఎస్ అధికారులు శాంతి మాట్లాడుతూ ఆడపిల్లలకు భేటీ బచావో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే 18 సంవత్సరాల ఆడపిల్లలకు, 21 సంవత్సరాల మగ పిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని, అలా ఉంటే మాకు వెంటనే గ్రామాల నుంచి సమాచారం అందించాలని కోరారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవన నిర్మాణాలకు గ్రామాలలో స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నామని రెవెన్యూ అధికారులను కోరారు. తాహసిల్దార్ శ్రీధర్ కలుగజేసుకుని వెంటనే వాటి పైన దృష్టి సారించి స్థలాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే తాహసిల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని కోరారు. మండల వైద్యాధికారి నాగరాజు నాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అదేవిధంగా డెంగీ దోమలు పెరగకుండా చూడాలని, వైద్య సిబ్బంది కూడా గ్రామాలలో విస్తృతంగా పని చేస్తున్నారని, ప్రజల అవగాహన పెంచుకోవాలని కోరారు. అగ్నిమాపక సిబ్బంది మాట్లాడుతూ విపత్కర సమయాలలో అగ్నిమాపకం సిబ్బంది సిద్ధంగా ఉంటుందని, ఈ ఏడాది 8 నుంచి 10 కోట్ల విలువైన వస్తువులు ప్రమాదాల గురి కాకుండా కాపాడని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ శంకరప్ప, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, అగ్నిమాపక సిబ్బంది రంగనాథం, ఎంఈఓ చంద్రశేఖర్, గృహ నిర్మాణశాఖ అధికారి శ్రీనాథ్, పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పరిటాల శ్రీరామ్, పరిటాల సునీతను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణానికి చెందిన టిడిపి హిందూపూర్ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు పొగాకు షకీలా అహ్మద్ అనంతపురంలోని పరిటాల సునీత పరిటాల శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించడం జరిగిందని, త్వరలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సమస్యలు పరిష్కారం అవుతాయని పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ భరోసా గా తెలపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిరాశ మిగిలిందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పార్టీ అధిష్టానానికి నిరంతరం సమాచారాన్ని అందించి అన్నివేళలా కృషి చేస్తానని తెలిపారు.

ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో ప్రతి వాహన దారుడు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని పట్టణ సీఐ డివి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే క్రమంలో భాగంగా ఆటో స్టాండ్ చెందిన సుమారు 200 మంది ఆటో డ్రైవర్ లతో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద సమావేశం నిర్వహించారు. ఆటో, ద్విచక్ర వాహనదారులు రాంగ్ పార్కింగ్, ఓవర్ లోడింగ్, రాష్ డ్రైవింగ్ లపై తగు జాగ్రత్తలు తెలియచేసారు. పోలీసులకు అసాంఘిక కార్యకలాపై సూచనలు సలహాలు ఇచ్చారు.

ఎస్పీ రత్నని మర్యాద పూర్వకంగా కలిసిన గోరంట్ల సిఐ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బోయ శేఖర్ మంగళ వారం ఎస్పీ చాంబర్‌లో జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్‌ని మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. విధులలో అంకితభావంతో పనిచేసి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎస్ పి సూచించారు.

జూనియర్ డాక్టర్ హంతకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర- ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల కేంద్రం నందు నాలుగు రోడ్ల కూడలి సర్కిల్లో ఆర్‌డిటి ఆధ్వర్యం లో డిగ్రీ కాలేజ్ మరియు కేజీబీవీ విద్యార్థులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, వివిధ గ్రామాల నుండి మహిళలు పురుషులు పాల్గొని, మానవ హారంగా ఏర్పడి కోల్కతాలో ట్రైనింగ్ డాక్టర్ మౌమితాను అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు, ఆర్డిటి ఏటీఎల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని వారు మాట్లాడుతూ మహిళలకు ఎక్కడాకూడా రక్షణ లేకుండా పోతుందని, పని ప్రదేశాల్లో అసలే లేదన్నారు. కావున ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని, మహిళలకు పిల్లలకు రక్షణ కల్పించాలని, మహిళలపై జరుగుతున్న ఈ అత్యాచారాలు భారతావని సిగ్గుపడేలా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా వేలాది మంది ప్రాణాలు కాపాడిన డాక్టర్ కే ప్రాణ రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారిణి, సిపిఐ మండల కార్యదర్శి చెల్లా శ్రీనివాసులు, ఆర్.డి.టి ఏ.టి.ఎల్ కృష్ణ, డిగ్రీ ప్రిన్సిపల్, కే.జీ.బీ.వీ పీడీ, ఆడిటి సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ మౌమిత మృతికి కారణమైన నిందితుడికి కఠిన శిక్ష విధించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: కలకత్తాలోని ట్రైన్ డాక్టర్ మౌమిత ను హత్య చేసి కిరాతకంగా చంపిన నిందితుడికి కఠినంగా శిక్ష విధించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధు సూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి కాలేజీ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్ మౌమితను అతి కిరాతకంగా చంపడం నిజంగా బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. దేశస్థాయిలో ఇలాంటి ఘటన మున్ముందు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. అత్యాచారం, మానసికంగా కృంగదీయుట, మహిళలు అని చూడకుండా అనేక హింసలు పెట్టు వారందరికి కూడా వెలువెంటనే శిక్షపడే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలని తెలిపారు. బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. నేడు పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాలలో ఉంటున్నారని, అలాంటప్పుడు ఇలాంటి ఘటనలు జరగడం నిజంగా దురదృష్టకరమని తెలిపారు. ఇటువంటి విషయాలను కేంద్రంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు తెలియజేసి, ఆ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బెస్త శ్రీనివాసులు, శ్యామ్ కుమార్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కొత్తపేటలో గల బాలుర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామకృష్ణను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి ఎస్ యు) రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాల వద్ద పిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయు నిగా పనిచేస్తూ, పాఠశాలకు వెళ్లకుండా ప్రభుత్వ వేతనం తీసుకోవటం అనంతపురం నగరంలో సాయి గంగా అనే కోచింగ్ సెంటర్ పేరుతో తరగతులు నిర్వర్తిస్తూ అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా ఆర్కే తెలుగు అని యూట్యూబ్ ఛానల్ పేరుతో స్వయానా అతని కోచింగ్ సెంటర్ పేరుతో తరగతి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ టీచర్ గతంలోనూ పాఠశాలకు వెళ్లకుండా సెలవులు పెట్టి కోచింగ్ సెంటర్లో తరగతులు నిర్వహిస్తున్నారని అనేక ఫిర్యాదులు వచ్చినప్పటికీ విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం దారుణం తెలిపారు. విద్యార్థులకు నష్టం చేకూరుస్తున్న రామకృష్ణను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు సలుపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నిరంజన్, పిఎస్‌యు పట్టణ అధ్యక్షులు నందకిషోర్ సాయి, వంశీ, ఆనంద్, కిషోర్‌పాల్గొన్నారు.

రజకులు ఐక్యతతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రంలోని రజకులు అందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగినప్పుడే సమస్యలు తప్పక పరిష్కారం అవుతాయని రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్యదర్శి జనరల్ కమ్మన తెలిపారు. మంగళవారం పట్టణంలోని చెన్నకేశవ స్వామి గుడిలో సమావేశాన్ని కు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సమావేశం కొనుటూరు ముత్యాలు అధ్యక్షతన కొనసాగింది. అనంతరం కమ్మన మాట్లాడుతూ రజకులను ఎస్సీల జాబితాలో చేర్చే విషయంలో త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే సమావేశంలో కార్యాచరణగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ధర్మవరంలో మడివాల మాచి దేవుని విగ్రహం ఏర్పాటు చేయాలని అందుకు నూతనంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి ముందుకు వెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు 15 మంది సభ్యులతో కూడిన కమిటీని కూడా వారు ఏర్పాటు చేశారు. నూతన కమిటీలో జిల్లా రజక అభివృద్ధి సంస్థ జిల్లా కార్యదర్శిగా అగ్రహారం ముత్యాలు, పట్టణ అధ్యక్షులుగా న్యామద్దల నరసింహులులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నారాయణస్వామి, అనంతపురం జిల్లా చైర్మన్ నారాయణస్వామి, శ్రీ సత్య సాయి జిల్లా చైర్మన్ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి లింగార్జున, ముఖ్య నాయకులు రాధాకృష్ణ నరసింహులుతో పాటు 50 మంది నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మానస నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాలేజీ గ్రౌండ్లో శ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవ వేడుకలు లో భాగంగా పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మానస నృత్య కళా కేంద్రం గురువు మానస ఆధ్వర్యంలో వారి శిష్య బృందం అలరించిన నృత్య నాటకం, నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి లు మానసతో పాటు వారి శిష్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ బహుమతులను పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి అలంకరణలో గురువు మానస వేషధారణ పట్ల ముఖ్య అతిథులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గురువు మానస మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోనే కాకుండా ఇతర జిల్లాలలోనూ ఇతర రాష్ట్రంలోనూ మన సంస్కృతి కలలను ఇనుమడితంప చేస్తున్నామని, విద్యార్థినీ విద్యార్థులకు భరతనాట్యం, కూచిపూడి నేర్పిస్తున్నారని తెలిపారు.

మారుతీ రాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు ప్రారంభం ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు లోగల శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో రాఘవేంద్ర స్వామి 38వ ఆరాధన మహోత్సవ వేడుకలు భక్తాదులు, ఆలయ కమిటీ, దాతల సహాయ సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేణు గోపాలరావు రాఘవేంద్ర స్వామి బృందావన రాతి ఉత్సవ విగ్రహాన్ని కి వివిధ పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పూర్వారాధన, గణపతి పూజ, కలసపూజ, నవగ్రహ పూజను నిర్వహిం చారు. సాయంత్రం స్వామివారికి ఉయ్యా లోత్సవ కార్యక్రమాన్ని కనుల పండువగా సాగింది. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ మల్లికార్జున, కృష్ణమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ కాలనీలో ..

ధర్మవరం ఎస్బిఐ కాలనీలో వెలసిన మంత్రాలయ రాఘవేంద్ర స్వామి వారి ఆలయంలో స్వామివారి 353వ ఆరాధన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మకర్త పద్మనాభ ఆచారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామివారి ఆరాధన మహోత్సవాలు దాతలు, కమిటీ సహాయ సహకారాలతో ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలి రోజున పూర్వ ఆరాధన నిర్వహించామని విశేష పల పంచామృతం కనక మహో పూజస్వామి వారిని విశేష అలంకరణ చేశామన్నారు. ఆలయంలోని మృత్తిక బృందావనం వివిధ అభిషేకాలతో అర్చకులు వాజీ రాజా ఆచార్‌తో పాటు శిష్య బృందం నలుగురు వేదమం త్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలను నిర్వహించిన తర్వాత వివిధ రకాల పూలతో, పూలమాలలతో అలంకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, పోలా ప్రభాకర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, ఆగస్టు 2024

మూడో రోజూ తగ్గని కనేకల్లు వంక ఉధృతి..

- ప్రజలకు రాక పోకలకు అంతరాయం
- సమస్య పరిష్కరిస్తామన్న అధికారులు

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ మండలం లోని హనకనహాళ్ వద్ద గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రెండు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ భారీ వర్షాల వల్ల హనకనహాళ్ - సొల్లాపురం రహదారిలో ఉన్న రెండు వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో హనకనహాళ్ గ్రామ ప్రజలకు ఎక్కడికి వెళ్లాలన్నా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు ఎక్కడి కక్కడే నిలిచిపోయాయి. దీనిపై స్పందించిన గ్రామ నాయకులు, రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, మాజీ ఎం.పీ.పీ ఎస్కే మల్లికార్జున, వైస్ ఎం.పీ.పీ వాల్మీకి నాగార్జునలు స్వయంగా మూడు వంకలను పరిశీలించి అక్కడికక్కడే ప్రభుత్వ అధికారులకు సమస్యను ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. వీలైనంత త్వరగా మా గ్రామానికి రోడ్లు బాగు చేయాలని, అలాగే వంకల పూడిక తీయాలని విన్నవించారు. అందుకు అధికారులు సత్వరమే అన్ని పరిశీలించి పరిష్కారం అయ్యేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు.

మూగజీవాలకు గాలి వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో గాలి కుంట వ్యాధి టీకాలను మంగళవారం పశు వైద్య అధికారులు నిర్వహించారు. ఇందులో గాలి కుంట వ్యాధి సోకిన తీగల మాదిరిగా చొంగు కారుస్తాయని, నోటి పుండ్లు ఖాళీ గిద్దల మధ్య పాల ఉత్పత్తి తగ్గుతుందని చెందుతాయని, రైతులు వీటిని గుర్తించుకొని అందుబాటులో ఉన్న పశు వైద్యశాలకు, సలహాలు సూచనలు తీసుకొని భవిష్యత్తులో రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.

ఎగుడు దిగుడు రోడ్డుపై ప్రయాణం సాగేదెలా..?

కంకర తేలిన గోవిందరాయునిపేట రోడ్డు

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని గోవిందరాయునిపేట గ్రామాని కి వెళ్లాలంటే అతి కష్టం మీద వెళ్లాల్సిన దుస్థితి. అధికారులు, ప్రజాప్రతినిధులు గాని మా గ్రామం వైపు కన్నెత్తి చూడని పరిస్థితి, కాలినడకన వెళ్లాలన్న కంకర రాళ్లు పాదాలకు తెగుతున్నాయి. ద్విచక్ర వాహనాలలో వెళితే టైర్లు బొక్కలు పడుతున్నాయి. మా గ్రామంలోకి వెళ్లాలన్నా రావాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కిలోమీటర్ కూడా లేని రోడ్డును, వేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోకి వెళ్లే రహదారి చాలా అధ్వాన్నంగా వుందని గోవిందరాయునిపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి నుండి ఒక కిలోమీటర్ దూరం కూడా లేని తమ రోడ్డుకు గుళక కంకర వేసి పైరోడ్డు వేయడం మరిచిపోయినట్లున్నారని, వెంటనే స్పందించి గోవిందరాయుని పేట గ్రామ రోడ్డుకు తారురోడ్డువేయా లని గ్రామస్తులు కోరుతున్నారు. ఈరహదారిలో నడవాలన్నా,టూవీలర్ పోవాలన్న ఎక్కడ జారి కిందపడిపోతామోనని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామం రోడ్డు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కంపోస్టు యార్డులో చెత్త వేరుచేయాలి

మున్సిపాలిటీలలో పొడి, తడి చెత్త సేకరణ చేయాలి : కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం : కంపోస్ట్ యార్డ్‌లో చెత్త వేరు చేసే పనులు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న కంపోస్ట్ (డంపింగ్) యార్డును పరిశీలించారు. కలెక్టర్ మాట్లా డుతూ కంపోస్ట్ యార్డులో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పొడి చెత్త వేరు చేసే పనులు చేపట్టాలన్నారు. యార్డు విస్తరణకు ఏమైనా అవకాశాలు ఉన్నా యా అని అధికారులతో ఆరా తీశారు. ప్రజలు ఇబ్బంది పడకుండా చెత్త వేరు చేసే పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయా లన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పొడి, తడి చెత్త సేకరణ మొదలు పెట్టాలన్నారు. అనంతపురం రూరల్ పరిధిలో సర్వే 26లో 12.46 ఎకరాలలో కంపోస్ట్ యార్డు ఏర్పాటు చేశామని, 2022 జనవరి నుంచి జనవరి 2023 వరకు నోవన్ గ్రీన్ ఏజెన్సీ ద్వారా చెత్త వేరుచేసే పనులు చేపట్టడం జరిగిందని, ఇంకా చెత్త వేరు చేసే పనులు ఉన్నా యని, తదితర వివరాలను నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. నగర పాల క సంస్థ కమిషనర్ పీవీఎస్ఎన్ మూర్తి, ఇంచార్జి సూర్యనారాయణ, డీఈ సుభా ష్, తహసీల్దార్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఫిషింగ్ కార్యకలాపాలు విస్తరించాలి

జిల్లాలో ఫిషింగ్ కార్యకలాపాలు విస్తరించాలని కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ మినీ కన్ఫరెన్స్ హాల్‌లో మత్స్యశాఖ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఫిషింగ్ కార్యకలా పాలలో చురుకుగా పాల్గొనే అర్హులైన మత్స్యకారులను గుర్తించి లైసెన్సులు జారీ చేయాలన్నారు. నీటి కొరత కారణంగా జిల్లాలో 25 శాతం మాత్రమే విత్తనోత్పత్తి సాధించిం దని అనంతపురం సూపరెంటెండెంట్ ఇంజనీర్, హెచ్ఎల్సి తో సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలన్నారు. రిజర్వాయర్, చెరువుల్లో క్యాట్ల, రోహు, మృగ జాతులతో పాటు ఇతర జాతుల చేపలను వృద్ధిచేయాలన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

విశాలాంధ్ర-పామిడి: పామిడి టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు ప్రధాన ఉపాధ్యాయుడు రామ్ కుమార్ అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ విద్యార్థినిలకు గుడ్డు టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, శారద, రాధా, ఆరోగ్య శాఖ సంతోషమ్మ, మహేశ్వరి, ఐసిడిఎస్ శాఖ అనిత, జయమ్మ, నారాయణమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దోమలను నివారిద్దాం..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: 'ప్రపంచ దోమల దినోత్సవం' సందర్భంగా లింగద హాల్ గ్రామంలో మంగళవారం దోమల వలన కలుగు వ్యాధులు గురించి విద్యార్థులతో ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త 1897 సం ఆగస్టు 20న ఆడ ఎనాఫిలిస్ దోమకాటు ద్వారా మలేరియా వ్యాధి వస్తుందని, కనుగొని ప్రకటించడంతో అందు గుర్తుగా ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటున్నామని, "దోమలు పుట్టకూడదు, దోమలు కుట్టకూడదు అన్న నినాదంతో ,డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, పాత టైర్లు, టెంకాయ చిప్పలు కాల్చి వేయాలని, రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని, ఇంటి కిటికీలకు వైర్ మెస్ వేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు చంద్రనారా యణ, ఆనంద, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఏర్రమ్మా, ఆశలు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌ను పారద్రోలుదాం..

విశాలాంధ్ర-ఉరవకొండ : హెచ్ఐవీ/ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని రైడ్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు మంగళవారం ఉరవకొండ లో ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, ఐసి టిసి కంట్రోలర్ రవి ప్రసాద్, సంస్థ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామల అభివృద్ధికి కలసికట్టుగా పనిచేద్దాం

విశాలాంధ్ర-గుత్తి(గుంతకల్): గుంతకల్ పట్టణం ఎంపీడీఓ కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన ప్రజా ప్రతినిధులు సమక్షంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంతకల్లు నియోజక వర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మండలంలో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించి గ్రామాల అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేయాలని, అందుకు కావాల్సిన నిధులను కచ్చితంగా తీసుకొస్తామని తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో ఉప ఖజానా అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్లతో సమావేశం నిర్వహించారు. ఉప ఖజానా అధికారి సురేష్ బాబుతో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబుబాకర్, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పెన్షనర్స్ నాయకులు అబూబాకర్, కుల్లాయి బాబు మాట్లాడుతూ పెన్షనర్స్ కి పి.ఆర్.సి. జరిగితే మాకు ఒక కాపీ ఇవ్వాలని, కానీ మాకు ఒక కాపీ కూడా ఇవ్వలేదని, తరువాత కము టేషన్ 15 సంవత్సరాలు ఉన్నది. అది 12 సంవత్సరాలకే తగ్గించాలని పెన్షనర్స్ కోరుతున్నారు. కానీ హర్యానా రాష్ట్రాల్లో, పంజాబ్ రాష్ట్రంలో కముటేషన్ 12 సంవత్సరాలకే తగ్గించారని, మన రాష్ట్రంలో కూడా 12 సంవత్సరాలుకు తగ్గించాలని పెన్షనర్స్ కోరుతున్నారు. సర్వీస్ పెన్షనర్ చనిపోయిన తరువాత వచ్చే పెన్షన్ ఫ్యామిలీ పెన్షన్ వస్తుంది. కానీ కుటుంబ సభ్యుల పెన్షన్ పేరు మారడం లేదని ప్రెసిడెంట్ అబుబాకర్ తెలిపారు. కార్యక్రమంలో పామిడి పెన్షనర్స్, గుత్తి పెన్షనర్స్ ప్రెసిడెంట్ అబుబాకర్, సెక్రెటరీ రామ్ మోహన్, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, వెంకటేష్, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు, స్వామి దాస్, పైజా వలి పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..

..ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-అగళి : అగళి జాతీయ రహదారి కూడలిలో మంగళవారం జరిగిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన లో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రొళ్ల మండలం కె.పి తాండ గ్రామానికి చెందిన నరసింహమూర్తి, జాత్రేనాయక్ ద్విచక్రవాహనంలో రొళ్ల వైపు నుండి శిరకు వెళ్లుతున్న సమయం లో జాతీయ రహదారి నాలుగు రోడ్డు కూడలిలో అగళి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎఎస్ఐ భషీర్, హెడ్ కానిస్టేబుల్ రామాంజి అగళి నుండి నరసమభూది కి వెళుతున్న సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో నరసింహమూర్తి నాయక్, జాత్రేనాయక్ తీవ్ర గాయలైనాయి. వెంటనే 108 వాహనంలో మడకశిర ఆసుపత్రికి తరలించారు. నరసింహమూర్తి నాయక్ పరిస్థితి విషమంగా వుండటంతో హిందూపురం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

భేటి బచావో బేటి పడావోపై అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం ఉర్దూ హై స్కూల్‌లో బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి వివరిస్తూ వీడియో ద్వారా అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తరువాత మాత్రమే వివాహం చేసుకోవాలి అని, బాల్య వివాహం చట్ట రీత్యా నేరం అన్నారు. డ్రగ్స్ కి దూరంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో పెనుకొండ పట్టణ టౌన్ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమం ద్వారా, పిల్లలకు ప్రభుత్వం చదువుకోవడానికి ఆర్థిక సహాయం, విదేశీ చదువుకోసం ఆర్థిక సహాయం అందిస్తున్నదని, ఆడబిడ్డలు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో దర్గాపేట హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి, టీచర్స్ నాజీయాబాను, అమీనా, టీడీపీ కార్యకర్తలు బర్కద్, షమ్మాన్, నజీర్, వాజీద్, షాఫీన్, మొహమ్మద్ సూపర్ వైజర్ పుష్పలత ఏఎన్ఎం పర్వీన్ ఎమ్మెస్ కె.నందిని అంగన్వాడీ కార్యకర్తలు మాబున్నీసా, నాగమణి, అనిత, రూప ఇతర పెద్దలు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమా

విశాలాంధ్ర-అగళి : స్థానిక గ్రంథాలయాన్ని మంగళవారం సత్య సాయి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమా ఆకస్మికంగా తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి గ్రంథాలయంలో పనితీరును గ్రంథాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అవసరమైన పుస్తకాలు అందించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రెహమాన్ భాషను గ్రంధాలయ అభివృద్ధికి మూలమైన గ్రంథాలయ సెస్సు వసూళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి గ్రంథాలయాధికారి బొజ్జ నాయక్, సిబ్బంది చిగనాగప్ప, పాఠకులు తదితరులు ఉన్నారు.

23న పంచాయతీలలో గ్రామసభలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఈనెల 23వ తేదీ మండలంలోని అన్ని పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బారన్ సాహెబ్ తెలిపారు. ప్రతి పంచాయతీ కేంద్రంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించి ప్రజలకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల గురించి తెలియ చెప్పాలన్నారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఈ పథకం గురించి గ్రామ ప్రజలకు తెలియచెప్పాలన్నారు. వాటి రికార్డులను పర్యవేక్షించాలి అన్నారు. సమావేశాల్లో ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనాలన్నారు.

23న పంచాయతీలలో గ్రామసభలు

విశాలాంధ్ర-అగళి : ఈనెల 23 న మండలంలోని అన్ని పంచాయితీల్లో ఉపాధి హామీ పనుల అమోదానికి గ్రామసభలు నిర్వహిస్తునట్లు ఏపీవో శివన్న తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కూలీలకు అవసరమైన పనులు కల్పించడానికి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి పంచాయతీ కేంద్రంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అనుబంధ శాఖల అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను వివరించడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు ఉపాధి హామీ పథకం పనులు కల్పించడానికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాల్లో ఉపాధి సిబ్బంది, శ్రమశక్తి సంఘం సభ్యులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనాలన్నారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపొద్దు

విశాలాంధ్ర-పెనుకొండ : ఎయిడ్స్ అంటువ్యాధి కాదు..వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకండి అని కౌన్సిలర్ శివజ్యోతి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోమీకు తెలుసా హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిటిసి కౌన్సిలర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, వ్యాధి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై వివరించారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు చూడకూడదు అన్నారు. వ్యాధిగ్రస్తులు సమాజములో అందరితో కలిసి జీవించే హక్కు ఉందన్నారు. అనంతరం హెచ్.ఐ.వి /ఎయిడ్స్, క్షయ వ్యాధి, సుఖ వ్యాధులు వాటికి చికిత్స,కండోమ్ ఉపయోగం, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏఆర్ టి మందులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, ఎన్ఎస్ఎస్ పిఓ లు హఫీజ్, శంకర్ నాయక్, శ్రీలేఖ, జన జాగృతి పి.యూ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు, శశికళ, హరిత పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని నందలపాడు, పప్పూరు రోడ్డు ఏపీ మోడల్ స్కూల్లో మంగళవారం ఒక సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకుడు అరవింద నారాయణరెడ్డి ఎంఈఓలు నాగరాజు, రామ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవ చేయడం, ప్రతిభావంతులకు ప్రతి నెల నిత్యవసర సరుకులు అందించడం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. అందులో భాగంగానే సేవా సంఘం ఆధ్వర్యంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు 25 ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు దాదాపు 1400 మంది విద్యార్థులకు 1400 భోజనం ప్లేట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యా ర్థులు, ఉపాధ్యాయులు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ అసంబద్ధతో ఉద్యోగులకు నష్టం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: గత వైసీపీ ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక నష్టాలు జరిగాయని ఏపీటీఎఫ్ (1938) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటసుబ్బయ్య వ్యాకనించారు. మంగళవారం బొమ్మనహాల్లో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు, 80 వసంతాల విరాళాల సేకరణ కార్యక్రమం భాగంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం 117జీవో లాంటి అశాస్త్రీయ ఆలోచనల ఫలితంగా విద్యారంగంలో అనేక సమస్యలు చుట్టుముట్టాయని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని అన్నారు. పిఆర్సి ప్రకటన ఆలస్యం అవుతున్న దృష్ట్యా రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐ ఆర్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కేటీ. రంగప్రసాద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఐహేశ్వర, ఎస్. రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి యు. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న రెవెన్యూ సిబ్బంది

విశాలాంధ్ర-హిందూపురం : జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి సవితమ్మ, కలెక్టర్ చేతన్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా హిందూపురం తహసీల్దార్ కార్యాలయపు సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్. వేంకటేశ్వరులు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్.రెడ్డి శేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్. అమరేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారి. మోహన్‌బాబులు అవార్డులు అందుకున్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-అనంతపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ అనంతపురం నందు రిడ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఐఈసి కాంపెయిన్‌ను హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఆర్టీ మందులు, ఏపీ ఎస్ ఏ సి ఎస్ అప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం వి .భాస్కర్, దిశా, రిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ , ఎస్ ఎస్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది శకుంతల, అలివేలు, శంషాద్ వీహెచ్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా కమిషనర్, డిప్యూటీ తాహసిల్దార్ వెంకటేశులు హాజరై బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటిలోనూ ఎంతమంది ఉన్నారు, కొత్తవారు ఎవరు అనేది తప్పనిసరిగా చూడాలన్నారు. మరణించిన ఓటర్లను మరియు డబల్ ఎంట్రీ, ఫారం 6, 7,8 క్లైమ్ తప్పనిసరిగా చేసి వాటి వివరాలను తప్పనిసరిగా నివేదిక ఇవ్వాలన్నారు. రెవెన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులు,బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమా

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక గ్రంథాలయాన్ని మంగళవారం ఉమ్మడి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమా ఆకస్మికంగా తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి గ్రంథాలయంలో పనితీరును గ్రంథాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అవసరమైన పుస్తకాలు అందించాలని సూచించారు. అనంతరం ఇక్కడికి వచ్చిన పాఠకులు గ్రంథాలయంలో కుర్చీలు మరియు శాశ్వత గ్రంథాలయ అధికారిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ గ్రంథాలయ అధికారి ప్రతాప్ స్వీపర్ గోపాల్, బి.డి.సి నరసింహరాజు పాఠకులు పాల్గొన్నారు.